# సూర్యచంద్రుల సాక్షిగా....

ఆదివిష్ణు

సెంట్రల్లో దిగండి డబ్బుంటే టాక్సీ ఎక్కండి. లేదూ, టినగర్‌కి బస్సులున్నాయి. ఎక్కేయండి. కృష్ణవేణి టాకీస్ దగ్గర దిగండి. "పెళ్ళాల" ప్రొడ్యూసరు విశ్వనాథం గారిల్లెక్కడని అడగండి చాలు. ఏ కిళ్ళీకొట్టు వాడైనా చెబుతాడు. వాడు చెప్పింది మీ కర్థం గాకపోతే కొట్టొదిలి మీ కూడా వచ్చి విశ్వనాథం ఇంటి దగ్గిర మిమ్మల్ని దించుతారు.

ఆ చుట్టుపక్కల అతనంత పరపతి పొందివున్నాడు.

విశ్వనాథం మదరాసువచ్చి పన్నెండేళ్ళు నిండేయి. భూము అమ్ముకుని సినీమా నమ్ముకుని వచ్చేడతను. వచ్చి రాంగానే కృష్ణవేణి ఏరియాలో పెద్ద ఇల్లొకటి అద్దెకు పుచ్చుకున్నాడు. 'వచ్చిన పెళ్ళాం నచ్చింది' అని మొదటి బొమ్మ. లాభాలు బాగా వచ్చేయి. వెంటనే "పెళ్ళామే నా దీపం" ప్రారంభించేడు. విడుదల గాకమునుపే రెట్టింపు లాభాలొచ్చాయి. విడుదలైంతర్వాత ఓహో ఆహా అన్నారు. ఆ రెంటినీ తమిళంలో లాగించేడు. అక్కడ సూపర్‌హిట్టయ్యేయి. కనక వర్షం కురిపించేయి. అద్దెకున్న ఇంటినే కొన్నాడు. మూడు పూలూ ఆరుకాయలుగా వర్ధిల్లుతూ పెళ్ళాల సినీమాలను ఏడాదికొకటి చొప్పున తీస్తున్నాడు.

* * *

బెజవాడలో అద్దాల మేడకి పెద్ద పేరుంది. ఊళ్ళో ఏ మూలదిగి అద్దాల మేడని చెప్పినా అట్టుకొచ్చేస్తారు రిక్షా వాళ్ళు. దూరాన్ని బట్టి బాడుగలో హెచ్చు తగ్గులుండొచ్చు గానీ. తీసుకురావడంలో తేడాలుండవు.

ఆ మేడ రామ్మూర్తిగారిది. చాలా కంపెనీల్లో చాలా వాటాలున్నాయి. సొంతానికి ఎగుమతి దిగుమతుల వ్యాపారం వుంది. లారీలూ, కారులూ వున్నాయి. భూమిపుత్రా వుండనేవుంది. సాయంత్రం ఆరింటికి టంఛన్‌గా ఇంటికొచ్చే అలవాటుంది.

మేడమీద ఏ.సి గదిలో ఏడింటికి కూచుంటాడు. తెల్లగుర్రానో, నల్లకుక్కనో పట్టుకుంటాడు మూడంటే మూడే రౌండ్లు తొమ్మిదింటి వరకూ పుచ్చుకుంటాడు. ఆ కోటా మించిపోడు. పోతే చిన్నాన్నలాగా పోతానని అతని భయం. తనకి చిన్నాన్న ఎర్రదీపం అయినందుకు ఆ కుటుంబిమ్మీద అతనికి వల్లమాలిన అభిమానం. రౌండ్లు పూర్తయింతరాత, ఖరీదైన డిన్నర్ తీసుకుని అక్కడితో దినచర్యకి చుక్క పెట్టేసుకుని డన్‌లప్ బెడ్ మీద తొంగుంటాడు.

* * *

కాకినాడలో మీనాక్షమ్మగారి పేరు చాలా మందికి తెలీదు. పోనీ. ఆవిడ భర్త సుబ్బారావు పేరు తెలుసుకుంతే "మోస్ట్ కామన్నేమ్ వుయ్ కుడ్నాట్ లొకేట్ హిమ్" అనేస్తారు వాళ్ళకి సొంత ఇల్లులేదు. ఉన్న అద్దెఇల్లుకూడా చాలా చిన్నదిగానూ, అనాకంగానూ వుంటుంది. వాళ్ళెక్కడ వుంటున్నదీ కావాలనుకుంతే గాంధీనగర్ గాంధీపార్కని అడగండి. అది ఫేమస్.

అక్కడికి వచ్చింతర్వాత కలెక్టరాఫీసు సుబ్బారావెక్కడుంటాడని అడగండి. జోకడంకోసం కలెక్టరాఫీసులో అంటారు. జాలి తలిచి మాకు తెలీదని నిజం చెబుతారు. మీకు అలుపు వసుంది. రెండు మూడు సోడాలు ఖర్చవుతాయి. బెంగపడకూడదు. మళ్ళా మళ్ళా వాకబు చేయాలి. నాలుగైదు సందులు తిరగాలి. లక్కీగా సుబ్బారావుకి అప్పు ఇచ్చిన ఆసామి కనిపిస్తే అడిగేరనుకోండి. అతను మిమ్మల్ని, సుబ్బారావునీ కలిపేసి బండబూతులు తిట్టేసి ఆనక నాకు తెలిసేడవదని చెప్పేసి వెళ్ళిపోతాడు. ఇదికాదు వరసనుకుని ఇంజనీరింగు కాలేజీలో అప్పుల పెట్టుబడితో శ్రద్ధగా చదువుకుంటున్న వాళ్ళబ్బాయి చంద్రశేఖరం పేరు సడన్‌గా గుర్తుకు రావచ్చు. అట్నుంచి నరుక్కురావాలనే సదుద్దేశంతో అతగాడి పేరు ప్రయోగించినా ప్రయోజనం ఏమీ వుండదు. అతను తబుద్ధావతారం. అతనెంత చదువుకుంటున్నా — వాళ్ళ పక్కింటి అమ్మాయి కూడా అతని పేరు తెలీదు. బాధపడకండి. వాళ్ళ ఇలు తెలుసుకోడానికి సులువైన మార్గం ఒకే ఒకటుంది. నలుగురు కుర్రాళ్ళ నిలబడే సెంటర్ దగ్గర ఆగి — సింగిల్ రోజ్ ఇల్లెక్కడని అడగండి. ఆ మాట వినగానే దువ్వెనల్తో తలలు దువ్వుకుని సిగరెట్లు ముట్టించుకుని — రండి రండంటూ మిమ్మల్ని ఆ ఇంటి దగ్గర దింపి సింగిల్ రోజ్ కనబడుతుందేమోనని గబగబా చూసేసి వెళ్ళిపోతారు. సింగిల్ రోజ్ అసలు పేరు పద్మ. అక్కడ కాలేజీలో బి. ఏ. క్లాసు చదువుకుంటోంది. మిస్ కాలేజిగా పేరు పొందింది. పద్మ చంద్రశేఖరానికి స్వయాన చెల్లెలు....

* * *

వెనకటికి—

కృష్ణాతీరంలో ఒకానొక గ్రామంలో సూరయ్య, చంద్రయ్య లనబడే ఇద్దరన్నదమ్ములు అపర రామలక్ష్మణుల్లా వుండి, ఆ గ్రామ వాసులకు అన్నదమ్ములెట్లా వుంటారో చెప్పేరు. గ్రామం మొత్తం వాళ్ళ చేతుల్లో వుండేది. ముప్పాతిక నేలకి వాళ్ళు కామందు లవడంవల్ల అట్లాంటి ఏర్పాటు జరిగింది.

సూరయ్య చంద్రయ్యలను సాక్షాత్తు సూర్య చంద్రు లనేవారు. వర్తమాన దేవుళ్ళనికూడ పిలిచేవారు. పగలు సూర్యుడెంత తీక్షణంగా వుంటాడో, రాత్రి చంద్రుడు అంత చల్లగా వుంటాడు. అవునా—

అట్టి విధంగానే—

అన్నదమ్ము లెంత అన్యోన్యంగా

దీపావళి
శుభాకాంక్షలతో

యునానీ-
సాంక్యో
లిమిటెడ్

(హైదరాబాద్
(ఆం. ప్ర) లో
నెలకొల్పబడిన
ఇండియా-జపాన్
ఫార్మస్యూటికల్
సంయుక్త పరిశ్రమ)

వున్నా చురకత్తిలాటి వాడు సూరయ్య. చద్దన్నం చంద్రయ్య.

లౌకిక వ్యవహారాలూ, వ్యవసాయం, ఆదాయవ్యయాలు వగైరా వద్దులన్నీ సూరయ్యగారు చూసుకునేవారు. పగలు ప్రజల మొహం చూడకూడదని చంద్రయ్య గడప దాటేవాడుకాదు.

సవాలక్ష వ్యవహారాలు ముగించుకుని, కనుచీకటి పడేవేళ డస్సిపోయి సూరయ్య ఇంటికి వస్తే - సరిగ్గా ఆవేళకి నిద్రలేచి స్నానం వగైరాలు ముగించి ఊళ్ళో ఉదయించేవాడు చంద్రయ్య.

మరంతే —

ఆ రాత్రంతా చంద్రయ్యగారు ఏలుబడి సాగేది. అది కడు కళాత్మకంగా వుండేది. శోభాయమానంగానూ + ముక్తాయింపుగానూ వుండి మనోహరంగా కూడా వుండేది. పీకల వరకూ తాగడం, ప్రత్యేకం తెప్పించుకున్న ఆడంగుల్తో కులకడం చంద్రయ్యగారి జాగారవిశేషం. అక్షరాల్లో కూర్చలేకపోయినా, అప్పటికప్పుడు మందుమీదా, ముండమీదా కవిత్వం అల్లి గళమెత్తి కమ్మగా పాడేవారు. దానికి సత్రకాయలు లయబద్ధంగా తలలూపేవారు. ఓహో అంటూనే గళాసులు లేపుతుండేవారు.

చంద్రయ్యగారి నుంచి ఏ రాత్రికి ఏ సత్రకాయకి పిలుపు వచ్చినా ఎగిరి గంతేసేవారు. ఆ పిలుపు కోసం ఊరి జనాభా అత్యాశతో ఎదురు చూస్తూ గడిపేవారు.

అయితే చంద్రయ్య కోరూలుంది. ఒక తడవ పిలిచిన సత్రకాయని మళ్ళీ రెండు నెలల వరకూ పిలిచేవాడుకాదు. ఎక్కడ పాటించక పోయినా ఈ మర్యాదలో మాత్రం ఆయన సోషలిజాన్ని తూ.చ తప్పకుండా పాటించేవాడు.

రానురానూ—

చంద్రయ్యగారి అగడం సూరయ్యగారికి సహించరానిదిగా అగుపించింది. లెక్కలవీ తణిఖీ చేసినప్పుడు చంద్రయ్యగారి కులాసా ఖర్చు చాలా ఎక్కువగా తోచింది. ఇంకా కలగజేసుకోకపోతే ఆస్తిహారతి కర్పూరమై పోతుందని దిగులు వేసింది. అన్నిటికంటే ముఖ్యం తమ్ముడు పతనమైపోతున్నాడని భయం కలిగింది. తమ్ముడ్ని మందలించి దార్లో పెట్టుకోవాలనుకున్నారు.

ఒకానొక వుదయం చంద్రయ్యగారు

---

సర్ శంకరన్ నాయర్ వైస్రాయ్ కార్యనిర్వాహకవర్గానికి రాజీనామానిచ్చి, ఆఖరిసారి వైస్రాయ్‌ని చూడటానికి వెళ్ళినప్పుడు ఆయన నాయర్ రాజీనామాకు తన విచారాన్ని వ్యక్తంచేసి "మీ స్థానంలో నియమింపబడటానికి ఒక సరియైన వ్యక్తిని సిఫారసు చెయ్యండి" అని కోరాడు. అప్పుడు శంకరన్ నాయర్ కాఫీ కప్పులు తీస్తున్న చప్రాసీని చూపించి "అతణ్ణి వేసుకోండి. నీటుగా దుస్తులు ధరిస్తాడు అందంగా వుంటాడు, మీరు చెప్పిన ప్రతిదానికీ తల ఊపుతాడు. మీరెక్కడ సంతకం పెట్టమంటే అక్కడ చూడకుండా సంతకం పెడ్తాడు" అన్నాడు.

---

మంచి నిద్దట్లో వుండగా ఖబురు వెళ్ళింది. నిద్దట్లోలేపినందుకు ఎర్రటికళ్ళని మరింత ఎర్రగాచేసి గాండ్రించేడు చంద్రయ్య. అన్నగారు పిలుస్తున్నాడని తెలీగానే చప్పున దిగిపోయాడు.

గబగబా తలారా స్నానంచేసేడు. అత్తరు దట్టించేడు. తడబడే అడుగుల్ని సరిచేసుకుంటూ వెళ్ళి అన్నగారి ముందు తలొంచుకుని నిలబడ్డాడు చంద్రయ్య.

లంక పొగాకుతో చుట్ట చేసుకుంటో తాపీగా అన్నారు సూరయ్య....

"నీయవ్వారం ఏమీ బాలేదురా చంద్రుడూ?"

"................."

"పట్నం ప్రయాణం ఎట్టుకున్నాను. నువ్వు రావలసి వుంటాది"

".... .... ...."

"రాతకోతలన్నీ ఇయ్యాలే జరిగిపోవాలి!"

చంద్రయ్య జాలిగా అన్నగారివేపు చూసేడు. అన్నగారు చుట్టమీద చూపు నిలిపి చాలా ఇదిగా అన్నాడు.

"మనం ఇడిపోతున్నాం!"

వాడిగా వున్న బాణం కసిక్కున గుండెల్లో దూసుకున్నట్లయింది చంద్రయ్యకి. ఎందుకని అడగటానికా-నీ. నాకిష్టంలేదని చెప్పడానిగ్గానీ గాయపడిన గుండె కలుగజేసుకోలేకపోయింది. అంతే!-

చకచకా పనులు జరిగిపోయేయి. అన్నీ రెండుగా భాగింపబడాయి. వేరుపడినందుకు చంద్రయ్య బాధ పడలేదు. ఆస్తిసగమే దక్కినందుకు అల్లాడిపోలేదు. శ్రీరామచంద్రమూర్తికి దూరమైనందుకు తల్లడిల్లిపోయేడు.

బ్రతుకుమీద రోత పుట్టింది. ఇరవైనాలుగ్గంటలూ ఉదయిస్తూనే వున్నాడు. ఆరోగ్యం క్షీణిస్తోంది. తనవాటాకి వచ్చిన డబ్బు తరుగుతోంది. ఇంత జరిగినా అతనికి అన్నగారిమీద గురీ గౌరవం చావలేదు. "మీ అన్న చేసింది తప్పని" ఒక సత్రకాయి మందుమీద అన్నయ్యని మాటనేసేడు. అటా కూసినందుకు ఆ మనిషి ఆర్నెల్లపాటు మంచమ్మీదే వుండాలని గొప్ప శిక్ష వేసేడు చంద్రయ్య.

తాగొద్దని కట్టుకున్న భార్య ఏడ్చింది. పసిపిల్లని అతడి పాదాలమీద వుంచింది. కానీ చంద్రయ్య వినలేదు. సంవత్సరం గిర్రున తిరిగేసరికి చంద్రయ్య బతుకు అమావాస్య అయ్యింది.

ఇదిట్లా వుండగా —

సూరయ్యగారు తమ్ముడి దినదినాభివృద్ధిని చూసుకుంటూ కుళ్ళిపోతున్నారు. బాధ్యత తెలుస్తుంది. బాగుపడ్డాడనుకుని ఈ ఏర్పాటు చేస్తే, పిచ్చికుక్కయిపోతున్నాడేవిటానే వ్యథతో ఆయన లోలోపల కుళ్ళిపోతున్నాడు. ఈ విషయం తన భార్యకిగానీ మగపిల్లలిద్దరిగ్గానీ తెలీదు. వాళ్ళకే తెలీనప్పుడు ఊరికేం తెలుస్తుంది?

తమ్ముడి బెంగతో బలహీనమైపోయిన సూరయ్యగారి గుండె ఒకనాడు అకస్మాత్తుగా ఆగిపోయింది. ఊరు ఊరంతా షాకైపోయింది.

బంగారంలాటి ఇద్దరంటే ఇద్దరే మగపిల్లలు. ఎంతో అనుకూలవతి అయిన భార్య, తరతరాలు కూచుని తిన్నా తరగని ఆస్తి. ఇంత వైభవంతో, ఎంతో ఆరోగ్యంతో వుండే పులిలాటి సూరయ్యగారు అంత అకస్మాత్తుగా ఎందుకు పోయేరో ఊరివాళ్ళకి ఒక పట్టాన అర్థంగాలేదు.

పూర్తిగా అర్థం చేసుకున్న చంద్రయ్య



అన్నగారి ఖర్మకాండలు పూర్తిగాక మునుపే తానూ తన బ్రతుక్కి తన చేతుల్తో తనే తెర లాగేసుకున్నాడు. ఇది మరింత విడ్డూరంగా తోచింది జనాభాకి.

ఇదీ టూకీగా ఆ కుటుంబంలో జరిగిన కథ. సూరయ్యగారి బిడ్డలిదరూ విశ్వనాథం, రామ్మూర్తి; చంద్రయ్యగారి కుమార్తె మీనాక్షమ్మ. అయ్యా, ఇక జరిగే కథని అవలోకించండి.


* * *

"పద్మా!" అని సింగిల్ రోజ్‌ని తియ్యగా పిలిచాడు వాళ్ళ కాలేజీ కుర్రాడు మోహన్.

"మోహన్!" అన్నది పద్మ మనోహరంగా.

స్థలం : ఒకానొక పార్కులో ఒకానొక మూల బెంచి!

సమయం : చల్లటి సాయంత్రం జారిపోయి రెండు గంటలైంది!




"నిన్ను పెళ్ళిచేసుకుంటాను పద్మా!" అన్నాడతను ఆమె చేతుల్ని ప్రేమగా తీసుకుని.

"నేను చాలా అదృష్టవంతురాలిని మోహన్" అన్నదామె అరమోడ్పు కళ్ళతో.

"అదృష్టం నీదికాదు 'పద్మా' నాది!" అన్నాడతను ఎంతో ఇదిగా.

"ఊహూ! అదృష్టం నాది 'మోహన్' నాది" అన్నదా పిల్ల ఇంకా ఎంతో యిదిగా.

"కాదు నాది!"

"అబ్బా! నా దంటుంటేను!"

"నా పెటాల్! నాదన్నాను!"

"ఏమైనా సరే! నాదే!"

"పద్మా!"

"మోహన్!"

"అట్లాగే అనుకో పద్మా! అట్లాగే అనుకో! కానీ -"

"కానీ ఏమిటి మోహన్?"

"మా స్థితిగతులు తెలుసుగదా?"

"మా తాతయ్యకి ముందుచూపుంటే, ఈ ప్రశ్న నేనడిగేదాన్ని మోహన్"

"ఎట్లా లేదన్నా పది లక్షలాస్తి మాది పద్మా!"

"తాతయ్య మంచిగా బతికి బావుంటే

Telegram
"Super Bazaar"

దీపావళి శుభాకాంక్షలతో

Phone No. Office : 75713
Super Bazaar : 75313

# విజయకృష్ణ సూపర్ బజార్

యూనిట్ ఆఫ్

## విజయవాడ కో ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్సు లిమిటెడ్

## విజయవాడ

సరసమైన ధరలకు నాణ్యమైన సరకులకు విజయకృష్ణ సూపర్ బజారుకు దయచేయండి

నిత్యావసర వస్తువులు సరసమైన ధరలకు, సరియైన తూకములతో అందచేయబడును.
ఆర్డర్లపై కావలసిన అన్ని రకములైన సరకులు సరఫరా చేయబడును.
వెనుకబడిన వర్గముల విద్యార్థుల హాస్టళ్ళకు, గవర్నమెంటు డిపార్టుమెంటులకు, జైళ్ళ, ఆస్పత్రులకు నిత్యావసర వస్తువులు.
హైస్కూల్సు, కాలేజీలకు ఆట సామాన్లు, స్టేషనరీ వస్తువులు సకాలములో సరఫరా చేయబడును.

K. సూర్యారావు
మేనేజింగు డైరెక్టరు.

M. C. మహాపాత్ర
చైర్మన్.

దీపావళి శుభాకాంక్షలు!
అశేష...
పాఠక జనంలో
విశేష...
పఠనాశక్తిని
కల్గిస్తున్నదేది?
జయశ్రీ
యువ
రచయితలను
ప్రోత్సహిస్తూ...
విద్యార్థిలోకాన్ని...
ఉర్రూతలు
ఊగిస్తున్నదేది?
జయశ్రీ
ఆబాలగోపాలాన్ని
అలరిస్తూ...
ఇంటిల్లిపాదిని
ఆనందపరచే
అత్యుత్తమ
సచిత్ర
మాస పత్రిక!
జయశ్రీ
దుర్గాగ్రహారం
విజయవాడ-2.
DIMPLE

పాతిక లక్షలుండేవి మాకు మోన్!"

"బట్! ఆయన లేడుగా డ్యాడ్!"

"అందుకే - పెంకుటింటో వుంటున్నాం మోన్!"

"అందుకే - నేను కానీ అని ఆగేను డ్యాడ్!"

"మోన్!"

"అవును డ్యాడ్!"

"అయితే ఇంతకీ ఏమిటంటావ్ మోన్!"

"మా నాన్నకి కనీసం లక్ష రూపాయిలైనా కట్నం కావాలి డ్యాడ్!"

"మీ నాన్నకి అదేం పోయేకాలం మోన్? ఈ వయసులో భార్య వుండగా మళ్ళీ పెళ్ళా? లక్ష రూపాయల కట్నమా?"

"డోంట్ బి సిల్లీ డ్యాడ్! పెళ్ళాడేది నేను, కట్నం కావల్సింది నాన్నకి!"

"అంటే? లక్ష రూపాయిల కట్నం నేనివ్వకపోతే నన్ను పెళ్ళాడవా?"

"నువ్వు కాదు ఇవ్వాల్సింది. మీ నాన్న, నాక్కాదు కావల్సింది, మా నాన్నకి!"

"హు! లక్ష రూపాయిలు కావాలి! అంతేగా!"

"అందుకే. కానీ అని ఆగిపోయేనని ఇందాకే అన్నాను."

"సరే! అయితే!"

"అంటే!"

"అట్లాగే యిస్తాము! లక్ష!"

"నువ్వు కాదు -"

"అవును! మా నాన్నే ఇస్తాడు లక్ష!"

"నాక్కాదు -"

"అవును! మీ నాన్నకిస్తాడు!"

"హూ! ఎట్లా?"

"మా తాత దరిద్రుడే కావచ్చు. మా పెదతాత మీ నాన్నలను పదిమందిని కొనగలడు. తెలుసా?"

"చెప్పేవు కావేంద్మా! వారి అడ్రస్సివ్వు! నాన్నకిస్తాను!"

"సారీ! మోన్! తొందరపడి మీ నాన్నని ఆయనదగ్గిరకు పంపించకు, ఆయన లేరు!"

"మరి?"

"ఆయన కిద్దరబ్బాయిలున్నారు. నాకు మేనమావలన్నమాట!"

"వారిస్తారా డబ్బు? అంటే, లక్ష?"

"ఇస్తారు!"

"అబ్బ! ఎంతమంచివాళ్ళు డ్యాడ్, నీ మావలు!"

"నా మావలు కాదు మోన్, మా అన్నయ్యకి మావలు!"

"కానీ—"

"ఇప్పుడు "కానీ" అని ఆగకూడదు నువ్వు. కథ పూరిగా విను. ఇద్దరు మావలకీ చెరో కూతురూ వుంది. సూర్యప్రభ పెదమావ ప్రొడ్యూసరు కూతురు; సూర్యరేఖ చినమావ బెజవాడమావ కూతురు. ఇద్దరూ అన్నయ్యలంటే ప్రాణం పెడతారు. ఇద్దర్లో ఎవర్నో ఒకర్ని అన్నయ్య పెళ్ళాడుతాడు. దట్ మీన్స్ అన్నయ్య పెళ్ళాడి లక్షాధికారవుతాడు. నీకు దణ్ణం పెడతాను, 'కానీ' అనకు మోన్! అన్నయ్య లక్షాధికారైన తర్వాత నా పెళ్ళి లక్షల్తో చేస్తాడు. చాలా?"

"ఇదంతా ఎప్పటికవుతుంది డ్యాడ్?"

"పిచ్చి మోన్! తొందర పడకు. ఈ శ్రావణంలో మన పెళ్ళవుతుంది. సరా?"

"సరి! మరి?...."

"అబ్బ! చాల్లే!"

"లేక నువ్వు మరీను!"

* * *

సర్కార్ ఎక్స్‌ప్రెస్ బెజవాడలో ఆగిన అరో నిమిషానికి సూర్యరేఖ ప్లాట్‌ఫామ్మీదకొచ్చి చంద్రశేఖరాన్ని చూస్తూ "హల్లో బావా!" అని ఆనందంగా పిలిచింది

'హల్లో' అన్నాడు చంద్రశేఖరం సిగ్గుగా.

ఇద్దరూ చెటావట్టాలేసుకుని స్టేషను బయటకొచ్చి కారెక్కారు.... కారు అద్దాల మేడ దగ్గిర ఆగింది.

స్నానాదికాలు ముగించి, రేఖ గదికి వెళ్ళేడు చంద్రం. రేఖ చంద్రాన్ని తీసుకుని ఏ.సి గదికి వెళ్ళింది; రేఖ తలుపు తట్టి "డాడి" అని పిలచింది.

"కమిన్" అన్నాడు రామూర్తి;

రేఖ చంద్రం చేతిని పుచ్చుకుని గదిలోకి అడుగు పెట్టింది. చంద్రాన్ని కళ్ళతో పలకరించేడు రామూర్తి. తన ముందరున్న మందుబిల్ల నొదిలి, మరో సోఫా మీద కూచుని - మేనల్లుడికి తన పక్కనే చోటిచ్చేడు.

"ప్రయాణం సౌఖ్యంగా జరిగిందా?" అడిగేరాయన.


చంద్రం నవ్వి ఊరుకున్నాడు. రేఖ నిష్ఠూరంగా రామ్మూర్తితో అన్నది-

"చూడు డాడీ బావకి నువ్వైనా చెప్పు! రైల్లో ఫస్ట్‌క్లాసులో రాలేదు."

"ఏరా? నిజమేనా?" అడిగేరాయన.

చంద్రం మళ్ళీ నవ్వేసి ఊరుకున్నాడు.

"ఇట్సాల్‌రైట్ రేఖా! ఇక ముందు




ఫస్టుక్లాసులోనే వస్తాడు. బావకి భోజనం ఎప్పాట్లు చూడు - నాకిక్కడ రెండో రౌండు పూర్తి కాలేదు." అన్నాడాయన.

చంద్రం లేచి రేఖతో కదిలేడు. గది బయటకు వచ్చింతర్వాత రేఖతో అన్నాడు....

"నువ్వు మీ నాన్నని 'డాడీ' అని పిలవడం నాకిష్టంలేదు."

"ఎందుకని?"

"ఇంగ్లీషు పిల్ల తెలుగు తండ్రిని పిలిచినట్టు ఎబ్బెట్టుగా వుంటుందినాకు. ఎంచక్క 'నాన్నా' అని పిలవరాదూ?"

రేఖ గలగలా నవ్వేసి అన్నది-

"అట్లాగే బావా, రేపు మన పెళ్ళయింతర్వాత ఇట్లాంటి ఆజలే మరికొన్ని జారీ చేయి. అక్షరాలా పాటిస్తాను."

చంద్రం గుండెల్లో బరువు పూర్తిగా దిగిపోయింది.

* * *

"నా మాట వినండి, మీకేం ఫర్లేదు. మీ అప్పు లెక్కాడికీ పోవు. నన్ను నమ్మండి. ఊపిరూ నెత్తురూ వున్న మనిషిన్నేను. మా మావగారు ఘోరన్యాయం చేయబట్టి కలెక్టరాఫీసులో గుమాస్తా నయ్యేను. ఆయనే చిన్నగా వుంటే కలెక్టరుగా వుండేవాడిని. అంచేత నేమిటంటే ఆ పాయింటొదిలేయండి. మా చిరంజీవి చంద్రశేఖరం నా ఆశలు వమ్ము చేయడు. వాడిని ఇవాళే సర్కారెక్కించేను. ఒక్కొక్కరు రెండేసి జిల్లాలు చొప్పున కొనే తాహతున్న ఇద్దరు మేనమావలున్నారు వాడికి. ఒక్కో మావకీ ఒక్కో కుమార్తె వున్నది. మా బంధుత్వాలు పటుక్కున తెంచితే తెగిపోయే దారాలుకావు. నా మాట నమ్మేయండి. మావాడు ఇద్దరు మేనమావల్లో ఒక మేనమావకి అల్లుడయ్యేది గ్యారంటీ, ఆతర్వాత, మీరు నాకు అప్పుగా ఇచ్చిన వందలూ వేలూ— అణా పైసల్తో సహా వువ్వుల్లో పెట్టి ముటజెప్పేది అంతకంటె గ్యారంటీ. గుండెలమీద చేతులేసుకుని వెళ్ళిపోండి. పెళ్ళిశుభలేఖలు కాస్త పంపుతాను. తిన్నగా పెళ్ళికి వచ్చేయండి. వచ్చేప్పుడు మీకూడా నేను రాసిన నోట్లు పట్టుకొచ్చేయండి. మా వాడు ముళ్ళు వేయడం మీ అప్పు చెల్లగొట్టడం రెండూ ఒకే ముహూర్తంలో జరిగిపోతాయి. కనకేమిటంటే. ప్రస్తుతానికి నన్నొదిలేయండి" అంటున్నాడు సుబ్బారావు పదిమంది మధ్య నిలబడి.

వాళ్ళని వప్పించి మరో గుంపువేపు నడుస్తున్నాడు సుబ్బారావు బాగా కంఠతా పట్టిన ఆ పాఠాన్ని అక్కడకూడా వినిపించాలనే సదుద్దేశంతో.

* * *

సర్కారెక్స్‌ప్రెస్ సెంట్రల్లో ఆగింది. స్టేషను బయట కొచ్చిన చంద్రానికి స్పేసపడవలాంటి కారొకటి స్వాగతం పలికింది. అందులో విశ్వనాథం. సూర్యప్రభ వున్నారు. చంద్రం విశ్వనాథానికి చేతులెత్తి నమస్కరించేడు. ప్రభని నవ్వు ద్వారా పలుకరించేడు. అప్పైనకారెక్కేడు.

కృష్ణవేణి ఏరియాలోకి కారొచ్చేంతవరకూ విశ్వనాథం చంద్రాన్ని క్షేమసమాచారములు అడుగుతూనే వున్నాడు. మధ్య మధ్య అతని చదువెట్లా సాగుతోందో కనుక్కుంటున్నాడు.

ఇంటిముందు కారాగింది. ప్రభ, చంద్రం కారు దిగేరు. విశ్వనాథం దిగకుండానే చంద్రంతో అంటున్నాడు.

"స్నానం గట్రాలు పూర్తి చేసుకుని, టిఫిన్ గట్రాలు తీసుకో. నీకు కంపెనీ ఇస్తుంది ప్రభ. వాహినీలో రికార్డింగుంది. అద్దైంతర్వాత వస్తాను."

"నాన్నగారూ!' అన్నది ప్రభ.

"ఏమిటి బేబీ!' అన్నాడాయన.

"టేప్ తీసుకురండి. బావకి వినిపిద్దాం!"

"అట్లాగే బేబీ! ఆర్యగం—"

ఆర్యగమనే కారు డ్రైవరు గేర్లు మార్చుకున్నాడు. కారు తూనీగలాగా దూసుకుపోతోంది.

"లవ్ డ్యూయెట్ బావా! బాలూ సుశీలా! సింప్లీ మార్వలెస్ అనుకో!" అన్నది ప్రభ.

"అద్సరేగాని ప్రభా! మీ నాన్నని గారనీ. అండీ అని పిలుస్తావే?"

"తప్పా బావా?"

"తప్పు కాదనుకో, గానీ, ఎవరో పరాయి వాళ్ళని పిలిచినట్టు ఆ పిలుపంత బాగోలేదు ప్రభా. నాన్నా! అని పిలు నాన్న నాన్నే- గారూ కాదు, అండీ కాదు."

"అట్లాగే బావా, నీకోసం నా అలవాట్లన్నీ మార్చుకుంటాను. సరేనా?"

చంద్రం గుండెల్నిండా గాలి పీల్చుకున్నాడు.

* * *

కాకినాడలో బోట్‌డోర్ వర్క్ పెట్టుకుని వచ్చేడు విశ్వనాథం. ఎట్లాగో అన్నగారు అంత దూరం నుంచి వస్తున్నారు గదాని రామ్మూర్తి కూడా బెజవాడ నుంచి కాకినాడ వెళ్ళాడు.

సుబ్బారావు సెలవు పెట్టేడు. అప్పటి

వాళ్ళందర్నీ పిలిచి తన స్నేహితులుగా బావమరదులకు పరిచయం చేసేడు. అవ అల వాళ్ళకి మర్యాదలు చేసేడు. పద్మ మోహన్‌ని ఆ నాలుగురోజులూ తన వెంట పంపింటూ. మేనమామల దర్జానీ హోదానీ అతనికి చూపెట్టింది. మీనాక్షిమ్మగారి హడావుడి యింత అంత కాదు. ఇరుగూ పొరుగిళ్ళవాళ్ళకి కారులోనే వెళ్ళి వస్తోంది. అడిగిన వాళ్ళకీ. అడగని వాళ్ళకీ తన పుట్టింటి గొప్పతనం గొప్పగా చెప కుంటోంది

ఒక్క చంద్రం మాత్రం బుద్ధిగా కాలేజీకి వెళ్ళివస్తున్నాడు.

మీనాక్షమ్మ ఇంట్లో ఆవిడ అన్నలిద్దరూ కాఫీలు తాగుతున్నారు. సుబ్బారావు. మీనాక్షమ్మ ఒకరిమొహాలొకరు చూసుకున్నారు. మీనాక్షమ్మ ప్రారంభించింది... జాగ్రత్తగా....

మీ' మెనీస్కి మధ్య మనూరి సిద్ధాంతి-


బొత్తిగా ముసిలాడై పోయేడు పాపం- కాకినాడ ఏదో పనిమీద వచ్చేట్ట. గుర్తుపెట్టుకుని మనింటిక వచేడు. ఉన్న గంట సేపూ నాన్నా వాళ్ళని ఊరికే తలుచుకుని కన్నీళ్ళు పెట్టుకున్నాడు. (చిరు చెంగుతో మీనాక్షమ్మ కళ్ళొత్తుకుంది) ఆ ఆపేక్షలూ, ఆ మంచి మర్యాదలూ మళ్ళా రావని ఖచితంగా చెప్పేడు. అటూ అనకండి సిద్ధాంతిగారూ వాళ్ళ పిల్లలం మేమున్నాం. పేదా గొప్పలు తేడాల్లేకుండా మేమెంతో కలిసి మెలిసి వున్నామావటాని నేనూ చెప్పేను. ముసిలాడు ఎంతో ఆనందించేడు."

"నిజమేనండి బావగారూ! ఎంత ఆపేక్ష లేకపోతే జమాజెట్టీల్లాంటి మీఇద్దరూ మీ పేద చెల్లెలింటికి వస్తారు చెప్పండి!" మాట అందించేడు సుబ్బారావు.

"ఏమిటో.... పోయినవాళ్ళు పోయేరు. ఆ బంధుత్వాలక్కడ్తో పోతే లోకం ఎప్పైనా అనుకోవచ్చు. మరేంలేదు. మీ అల్లుడు కూడా ఎదిగి వున్నాడు, ఎంచక్క ఇంజనీరింగు చెప్పిస్తున్నాం మీ హోదాకి తగ్గ చదువే-వాడి పెళ్ళికి తొందర లేదు గానీ. పిల్లది గుర్రంలాగా ఎదిగిపోయింది. దానికి ఒకింటిదాన్ని చేయాలిగదా. రెండు పెళ్ళిళ్ళూ ఒకేసారి చేద్దామని మీ బావగారంటున్నారు"

"అంతేగదండి మరి! ఖరు లోఖర్చు!" అన్నాడు సుబ్బారావు.

"అది సరేనండీ అబ్బాయి యిష్టమే



వియత్నాం కవిత :

# ప్రతి అంబులో ఒక హరివిల్లు

[ఎన్ గుయాన్ ఖానాచి పదేండ్ల వియత్నాం బాలిక. హ్యూయాంగ్ నగరంలోని డిన్ తియాన్ హోంగ్ ప్రాథమిక పాఠశాలలో మూడవ ఫారం చదువుతున్నది. ఆరేళ్ళ అతి చిన్న వయస్సునుంచే ఆమె కవిత వ్రాయడం ప్రారంభించి పత్రికల, పాఠకుల ప్రశంసల్ని, ప్రోత్సాహాన్ని పొందింది. మాతృభూమి రక్షణకు స్వాతంత్ర్యపరిరక్షణకు జరిగినపోరాటం విమానదాడుల విధ్వంసక కాండల నడుమ జీవితాన్ని గూర్చి ప్రజలు పడే ఆరాటం కళ్ళారా చూసిన ఆ లేత మనసు తన హృదయంపై హత్తుకుపోయిన ఆ దృశ్యాల్ని ఇతివృత్తంగా తీసుకొని ఎన్నో గేయాలు రచించింది. వియత్నాం విజయోత్సాహాన్ని పురస్కరించుకొని హైఫాంగ్ నగరంలో జరిగిన కవి సమ్మేళనంలో ఆమె తన ఈ గేయాన్ని వినిపించి శ్రోతల మన్ననల్నే గాక, ప్రథమ బహుమతి కూడా పొందింది.]

రొమ్ము ముందుకు విరుచుకొని
ధీమాతో నిలచిన యువ వీరుడిలా
వుంది
దేశ చిత్ర రేఖాపటం....
కరదీపికల్లో యంత్ర వాహనాల్లా
పురోగమిస్తున్నాయి
మందార మకుటాలు ధరించిన
తూణీరాల పటాలాల సమూహం....
మురళినుండి వెలువడే
సరాగ స్రవంతిలా స్రవించే
మధురమైన జలాల్లో కూడిన
హ్యూయాంగ్ నదీ తీరాన్నున్న
హ్యూనగరాన్ని—
.... .... నిన్ననే మరి
తమ కౌగిలిలోకి తీసుకున్నాయి.
ఈ తూణీరాల బారులు .... ....
ఈ సాయం వేళకు—
ఓడరేవైన దానాంగ్ నగరంలోకి
సుడుల హోయలతో
కెరటాల లయతో
ప్రవేశించుయీ శరపరంపర....
ప్రతి ఒక్క అంబులో
విరిసింటో హరివిల్లు....

మూలం :
చి॥ ఎన్ గుయాన్ ఖానాచి
స్వేచ్ఛానువాదం :
శ్రీ చంద్

---

విటో కనుక్కున్నారా?" అడిగేడు విశ్వనాథం.

తదుపరి చంద్రం రంగప్రవేశం చేశేడు. వినయంగా నిలబడి తన మనసులో మాట పొందాగా మర్యాదగా ప్రకటించేడు మావలిద్దరికీ.

"నాకు ప్రభన్నా, రేఖన్నా చాలా ఇష్టం. వాళ్ళిద్దరికీ నేనంటే అంతేఇష్టం. క్షమించాలి. ఈ వివరాలు మీకింత వరకూ చెప్పలేదు. ఇద్దర్నీ చేసుకునేందుకు చట్టం మాట ఎట్లావున్నా - ముందు మీరు వప్పుకోరు. అందుచేత, ఇద్దర్లో ఎవరో ఒకర్ని మీరు సంప్రదించుకుని చెప్పండి. పెళ్ళాడటానికి సిదంగావున్నాను."

చిరంజీవి మాటలకు తల్లితండ్రులు ఎంతో ఆనందించేరు. తల్లి వెంటనే అనేసింది.

"చూసేరుట్రా, నా బిడ్డ ఎంత చదువుకున్నా - మేనమావలంటే వాడికున్నభక్తి విశ్వాసాల్లో వీసమెత్తు తభావతులేదు. ఎక్కడికి పోతుందీ మనింటి మంచీ మర్యాద?"

నిజమే -

ఆ మంచీ మర్యాదలు ఎక్కడికీ పోలేదు. అట్లాగే అన్నదమ్ముల మధ్య ఆ ఆత్మీయతా, అన్యోన్యతా కూడా పోలేదు. అందువల్లనే వాళ్ళు వచ్చిగా ఒకర్నొకరు సంప్రదించుకోలేదు. ఒకరిమీద మరొకరికున్న గురిగౌరవమే యిందుక్కారణం. సూర్య చంద్రుల అంత వాళ్ళల్లోనూ వుంది మరి!

ఏ సంగతి తెలియ జేస్తామని అన్నదమ్ములిద్దరూ వెళ్ళిపోయేరు.

కొన్నాళ్ళకి—

విశ్వనాథం నుంచి జాబు వచ్చింది. అందులో ఇట్లావుంది.

చంద్రం సూచించిన సలహా నాకు బాగా నచ్చింది. ఏ పిల్లనిచ్చి చేయాలనే నిర్ణయం మాకు వదిలినందుకు సంతోషమే గానీ, అది నన్ను గొప్ప చిక్కులో పెట్టింది. తమ్ముడి పిల్లని కాదని నా పిల్లనిచ్చి చేయడం నాకు సుతరామూ ఇష్టం లేదు. నేను సూరయ్యగారబ్బాయిని అందుచేత ప్రభకి ఈ ఊళ్ళోనే సంబంధం చూసేను. పిల్లవాడు నా కొత్త పిక్చర్లో హీరో వేషం చేస్తున్నాడు, మనవాళ్ళే, కానీ డబ్బున్న వాళ్ళు కాదు. డబ్బు గురించి నేను పట్టించుకోను. కుర్రవాడి గుణం మంచిది. అందుకే ప్రభ పెళ్ళి అతన్తో నిశ్చయించేను. వచ్చే నెల పదహారున పెళ్ళి. తమ్ముడికూడా ఇవాళే జాబు రాస్తున్నాను చంద్రాన్ని అల్లుడిగా చేసుకోమని.

ఆ ఉత్తరం చదివిమీనాక్షమ్మ విలవిల్లాడింది. సుబ్బారావు ఆమెను గదమాయించేడు. సినీమా సంబంధం తప్పటమే మంచిదన్నాడు. నిక్షేపంగా రామ్మూర్తి కుమార్తెనే చేసుకోవచ్చన్నాడు.

ఆ సాయంత్రం పోస్టులో రామ్మూర్తి నుంచి కూడ జాబు వచ్చింది. అందులో చాలా తక్కువ వాక్యాలూ+ఒక శుభలేఖ వున్నాయంతే!

అన్నగారి కూతుర్ని కాదని నాపిల్లని చంద్రానికెట్లా ఇస్తాను? అందుకే - అన్నయ్యకి అడ్డం పడటం ఇష్టం లేక నా పిల్లకి డాక్టర్ ఆనందరావు సంబంధం ఖాయ పరిచేను. శుభలేఖ పంపుతున్నాను. పెళ్ళికి తప్పకుండా రండి.

— ఆ పైన కథ చాలా వేగంగా చెప్పుకోవచ్చు.

ఏమని!

సుబ్బారావుని అప్పుల వాళ్ళు బతుకనివ్వడంలేదని, చంద్రం ఇంజనీరింగు చదువాగిపోయిందనీ, పద్మకు మోహన్ చాలా దూరంగా వుంటున్నాడనీ, మీనాక్షమ్మ సంగతి సరే సరని! ★